# వెధవగోడవ

రోజూనే శుదరాలీ, మహూర్తం దానికేని గుమ్మంముందు రిక్షా యెక్కానో లేదో యెదురైంది జేగిస్తా, ఆ, అదే మావంటలక్క అసలు నాకీ పట్టింపులు లేవు కాని అదంటే చెడ్డవాళ్లు మంట నేనంటే యగతాళి-మరీను దోర దానిమ్మకాయలా డెక్కించుకొచ్చింది కొంప మునిగినట్టు అదీమధ్య గుంటూరులో ఓభోజనహోటలెట్టి, టిక్కెట్టుపుస్తకాలమ్మి అర్ధరాత్రే చెక్కేసింది తరువాత బెజవాడ బ్రహ్మానందం గుడ్డలకొట్లో యేజంటుగా పనిచేసింది మెట్టూరుమల్లు, లాంకొతు వగైరా కోటాగుడ్డలు బ్లాకుమార్కెట్టులో అమ్మి, పోలీసాళ్ల చేతుల్లోంచి తప్పించుకుని చక్కా వచ్చింది మా కొంకి నాటకి కొంపలో పప్పులూ, ఉప్పులూ, నెయ్యి యెత్తుకుపోయి అమ్మడం, వధవ కూతురు వ్యూహం ఒహాటే తిప్పుకోడం

“ఘూ క్షిప” అని దిష్టితీసేసుకున్నా

“యేం అబ్బాయ్ పిలని చూడ్డాని కెడుతున్నావా?” దానికెందుకూ నా గొడవ “జైనమ్మాయ్” అన్నా గుడ్లెర్ర జేస్తూ

బెజవాడకు ఒహా యింటరు టిక్కెట్టుచ్చుకున్నా పెట్టెక్క బోతోంటే “ఏయ్ పంతులూ! యిద పరుపులు పెట్టె టిక్కెట్టేదీ” అన్నాడు ఓ పాత గ్రీకా యేనుగు ఆ మీసాలూ వాడూను అడుగున్నర చుట్టో హాటి నోట్లో కుక్కాడు వెధవచిదర-పెట్టి నిండా ఉమ్మలే! యెక తిరగేస్తున్నాడు బజ్జీలు కలెక్టర్ను బదిలీ చేయిస్తాట్ట భద్రాచలానికి యింటకి రమ్మని కబురుజేస్తే, మట్లాడ్డానికి, యేదో ఇంగ్లీషులో పేలాట్ట, అందుకని “చంద్రమౌళి నేనేం చెప్తే అదే, ఆ!”

“ఆ పక్కని ఓ ‘శ్రీ’ తగలడైవయ్యా!” అన్నా మంత్రిగారిమీద గౌరవంకొద్దీని

“యేం, జనపయ్యగారు, యందాక!” అని ప్రశ్నించాడు నాపక్క న్నాయుడు గారు

“మద్రా సెల్తుండా”

“చచ్చాంపో” అన్నాను (నాకిదో అలవాటు వెధవగోడవ)

“ఆయన ఒక డిస్ట్రిక్టుబోర్డు మెంబరండి” అన్నారు నాయుడుగారు యేమిటో, పెద్ద నావేపే చూస్తున్నాడు మీసాలాయన, తిగ్గమన్నట్టు వెధవచుట్ట తెమ ల్దెంత సేపటికీని, ఆరిపోయినా ఊఁ చీకేస్తున్నాడు పెట్టి కప్పు లెగిరిపోయేట్టు మాట్లాడ్డం ఒహాటే తుప్పర కొట్టే సేస్తున్నాడు మొహంమీదని

యేలూరు వచ్చాక మళ్లీ తగులుకున్నాడు జగ్రటాయుడు అబ్బ! టింపనం చిరిగపోతూంది అందరికీ వినబడేట్టు “యేరా కోటాయ్ సర్టిఫికట్లన్నీ తెచ్చావంట్రా!” అన్నాడు మేనల్లుడు కేసి

“ఆ తెచ్చానే మామాయ్”

“యేదో పనిమీ దెడ్తున్నట్లున్నారు” అన్నారు నాయుడుగారు

“ఆ మావోడికి వుద్యోగం యిప్పింతామని, చంద్రమౌళిదగ్గిర కెల్తుండా”

నే *Died* ఐపోయా, “బలె అదేం మాట! వాళ్లో పెట్టుకూచున్నారేంటి, యెవడికి పత్తే వాళ్లకివ్వడానికి?” అన్నా నాయుడుగారితో

“మరేలాండీ పార్టీ *build up* చేసుకోడం? రేపు ఎలక్షన్లు రాడంలామరి మీవాళ్లో నాలుగోట్లు యిప్పిస్తే మీరూ డిప్యూటీ పంచాయతీ ఆఫీసరే”

“ఐతే అలిండియా కరప్షన్ కాంగ్రెసు సభ్యుడవాలి అసలీ పర్వేను కమిషన్లు *M L A* లు నల్లమందు మింగేసు కూచున్నారన్నమాట మనకెందుకు వధవ గొడవ” అన్నా చికాకుపుట్టి

బెజవాడ స్టేషనొచ్చిందని నేనూ, నాయుడుగారూ లేచాం

“ఈయన నాలుగేళ్లనుంచీ పర్మిట్లు కొట్టుకొచ్చి బ్లాకులో అమ్ముతున్నాడు మొన్ననే పట్టుబడ్డాడు అందుకని కలెక్టర్ను, *D S P* ని బదిలీ చేయించడానికి మద్రాసు ఊరాయిస్తున్నాడు చాల అమాంతంగాడండి” అని నా చెవులో ఊదేరు నాయుడుగారు

“చంపేశాడు —— ఆఫీసర్లను నానా తిప్పలు పెడ్తున్నార్లండి యీ కాంగ్రెసాళ్లు”

“యేవోయ్ కూలీ”

“వోయ్ గీయ్ అనకండి బొమ్మరిదనుకున్నారేంటి” వెధవముక్క మాటలూ వాడూను

“రక్కుతావేంటి! మీద కొచ్చేస్తున్నావు” అని నూటుకేసు, బెడ్డింగు వాడి నెత్తి నెట్టా యీ కాస్త సామానుకి పావలా యిమ్మంటాడు నేను బేడాతప్ప నకేమిరా అంగనన్నా ఆపక్కన ఓబోర్డుదగ్గర కెళ్లి చూశా “కూలీ కట్నములు బగువుకు అణాన్నర మాత్రమేనని” యింకా చాలా బరికేశారు ఊఁ కోతలు వెధవ గొడవ

“యిదుగో! పావలా యివ్వను స్టేషను మాస్టరుదగ్గిరకెళ్లా, రిపోర్టు చేస్తా” అని బెదరించా

“‘తప్పు, తప్పు, భూపాళం పగిలేను’” అన్నాడు

“తగ్గు తగ్గు కపాలం మోగేను” అని ఆ పావలా వాడి బొందనబెట్టా

బకింగ్ హాం పేటలో కుడిభుజం వారింట్లో అద్దెకుంటున్నాడు మాగుగ్గిలం గాడు, భార్యా, కూతురితోని రిక్షావాడికి గుర్తుచెప్పి ఎక్కా అరండేలుపేట సాయిబుగుర్రంలా నడుస్తున్నాడు వాడి కాళ్లూ వాడూను గుగ్గిలం సాంబశివుడు, నేను చిన్నాట్నుంచి చదువుకున్నాం వాడు కేవలం వాయునందనుడు కాలేజీ నాటకాల్లో హనుమంతుడివేషం తప్పితే మరో హాటి వాడి కిచ్చేవారు కాదు ఒక్కతోక తరువాయి అన్ని లక్షణాలూ వున్నాయి స్నేహితులదగ్గిర నానా కోతిచేష్టలు చేసేవాడు కాని కొత్తాళ్లదగ్గిర, వెధవ ముంగిలా వుంటాడు

సామాను అరుగుమీద దెట్టించి, రిక్షావాడికి ఓ పదిరూపాయల నోటిచ్చా, మార్చుకురమ్మని రిక్షా అక్కడే పెట్టి పొమ్మన్నా లేండి

"వోరేవ్, గుగిలం సాంబశివుడూ' అని కేకేశా యింట్లోకి యింటివారమ్మ వొచ్చి యిల్లు మారారండీ రెండురోజు లైంది

'చంపేశావు యిప్పుడెలా, నాకు తెలీదే? అన్నా కొస్చెన్ మార్కు మొహంపెట్ట 'దగిరేలెండి లక్ష్మీటాకీసు కెసె మాతమ్ముణ్ణిప పుతా యిల్లు చూపిస్తాడు అంది మహాతల్లి మండోదరి

అరే! యింకా రాడేం వెధవ, ఉడాయించాడా యేటి ఖర్మ! పొద్దుగ కైంది, గంటైంది ఐపులేడు కొట్టేశాడు నోటు కొస్తా వాడి సొమ్మేంపోయింది? రిక్షా నాకు తాకట్టెట్టాడు అంట్ల వెధవ — టక్కరి స్కౌమాన్ — దగా కేసరి — పచ్చి కేడీగా వున్నాడు

కుడిభుజం వారబ్బయి రిక్షాలో యెక్కి కూచున్నాడు వెధవఖర్మ! పెట్టికూడ యెక్కించుకుని ఎళ్లా లాగడం? సామాను మళ్లీ రిక్షాలో పడేసి సందు చివరికెళ్లి చూచా కనబడతాడేమోనని టోపీ వేసి చక్కాబోయాడు తెంపు బిసెంటురోడ్డు మీదని వెళ్లాలి కామోసు రిక్షా లాక్కుంటూ వెధవగోడవ

పుగోముని వెనక్కొచ్చేసరికి రిక్షా దగిరసా నిలబడాడు ఓ అబ్బి గాంధీటోపీ ఖద్దరుబట్టలు వేసి కోరా నమిలేస్తున్నాడు పొలిటికల్ సఫరర్లాగ వాలకం చూస్తే పీక నలివేట్టున్నాడు గోపీదాసు

'ఏయ్ మిస్టర్! రిక్షావాడేడీ దీనికోసం వెతుక్కుంటూ వస్తున్నా" అన్నాడు రిక్షా చేత్తో పట్టుకుని ఘరానాగా

చచ్చాంపో యేమిటి సంగతి?"

"అద్దెకట్టకుండగా తప్పించుకు తిరుగుతున్నాడు"

"అయితే యిది మీదేనా?

"మరేవటి? యిదుగో చూడు నా పేరు" అని రిక్షాకింది పేరు చూపించాడు

'నాది నేను తీసుకెళతా'

"ఆగవయ్యా నా పది రూపాయలు కొట్టేశాడు నువ్వేంటి మధ్యని? నీకివ్వను పోలీసు స్టేషన్లో పడేస్తా' అన్నా బెదిరిస్తాను

తగినట్టున్నాడు సౌమ్యంగా స్టేషన్లో కెళితే యిప్పుడే తేలేపనికాదు నాకు అద్దె వండకైపోతుంది


"అయితే నా పదిరూపాయలు యిచ్చేసి తీసుకుపో' అన్నా అకెన్సులో

'వాడెవడో కొట్టేస్తే నన్నిమ్మంటా వేమిటయ్యా" అని పెద్ద కేకపెట్టాడు ఇంతలో పదిమంది మూగేరు నానారభస నాడటూ, నేనిమో పట్టుకు లాక్కుంటున్నాం రిక్షాని వెధవతీర్పులు మూడు రూపాయలు తీసుకుని వదిలెయమంటాడు ఓపక్షి వాడబ్బసొమ్మేదో దాచేసినట్టు యితలో ఓ కాని స్టేబులొచ్చాడు గుంపులోకి దేముడిమీద భారంపడేసి సంగతంతా చెప్పేశా చెబుతోంటేనే ఆ కిల్లీగాడి నొక్కాపట్టుకుని బూటుకాలితో నాలుగూ మోగించేశాడు నాకూ మూడిందనుకున్నా చేతులో గుంజికాయొపట్టుకుని

"యెవర్రా వాడు చెప్పు వెంకడేనా" అంటూ యింకోతాపు తగిలించేసరికి "ఔను బాబూ అన్నాడు చేతులు ముడుచుకుంటో

'తియ్యి పదిరూపాయలూ ఆయనకిచ్చేయి' అని నాడబ్బు నాకిప్పించేశాడు థాంక్సు చెప్పా కరుణాకరుడికి

"అబ్బే! దానికేముంది లేండి? బెజవాడలో యిదో కొత్తవృత్తి నాగూ పీడూ



లాలూచీ పడి తరువాత పంచుకుంటారు మీ రెళ్లండి శిళ్ళ సంగతి నే చూచుకుంటా" పోలీసోడికి ఓరూపాయిద్దామనుకున్నా చాల స్ట్రిక్ట్‌మాన్‌లా వున్నాడు యివ్వబోతే నాకు మోసుతుందని మానేశా

మర్నాడు ప్రొద్దునే తొమ్మిదిగంటలకు పిల్లని చూడ్డానికి వొస్తామని గాంధీనగరం కబురు చేశాడు మా సుగ్గిలంగాడు నే వెళ్లిన రోజు రాత్రంతా కుంభవర్షం కురిసింది ఎల్లాగో ప్రొద్దున్నకి వెలిసింది

ఆపిల్ల తండ్రిపేరు సంబరాల శేషయ్యగారు కాకినాడ్లో ఓసారి చూచాను, మాయింటికి వొచ్చినాడు

నారాత కాకపోతే యే బండో యెక్కిపోకూడదూ! దగ్గిరలాని నడవడం మొదలెట్టాం, బి సెంటురోడ్డునిండా పాడుబురద వేసవకాలు మరి రాటం... ఓ నాపసన్యాసి కొరుతోలాడు బురదలోంచి నాసూటంతా బురదే వెధవ కొరూ వాడూను

"ఒకే సాంబాంప్ జట్కా చేసుకుందాంరా" అన్నా

"ఇక్కడేరా, ఆవొంతెన దాటికామంతే రానే వచ్చింది" అన్నాడు నాకర్మం కాలడానికి ఉత్త తోడిమ ఎందుకూ పనికి రాను

ఏ...రు కాలవ వొంతెన మీదుగా నడుస్తున్నాం చెడ్డయిరుకు డొక్కల్లో పొడిచేస్తున్నారు మోచేతులెట్టి "వాడి శార్ధంలా వుంది వొంతెని కట్టడం ఇటు వొరుగుతే కాలవ, అటు కొర్లు, బురదాను ఎల్లా చావడం?" అని గొణుక్కుంటూ పోతున్నా నా వనక్కాలే ఒహోయన అందుకున్నాగు

"యీ పురపాలక సంఘాల్లో వాటాలు పంచుకోడం తప్పితే వేరే చేసేదేమీ కనబడ్డం లేదని"

"మా బాగా అన్నారు! యివి బురద పాలక సంఘాలు, కంట్రాక్టరు, కౌన్సిలర్ల పోషకసంఘాలు అంతా దగా ఎక్కడ చూచినా లంచగొండిగాళ్లే" అని-యింకా యింకా పేలేస్తున్నా వెనకాలనుంచి పెద్ద మునిసిపాలిటీ ఏనుగులదండు వచ్చేస్తోంది నేను తప్పుకుందాంకదాని ఒక్కాలెత్తి అలా వేయబోయేసరికి, పరుగెత్తుకుంటూ వచ్చి, మనిషిపడంగా యెత్తేసింది గాల్లోకి ఓ వరాహాసిబ్బి ఎలా వుందో పందిలాగ ఓ ఊరకుక్క తరుముతోంది దాన్ని

ప్రతీ చవటా నవ్వడం - చెడ్డ సిగ్గేసిపోయింది చీంపట్టి చస్తారు వెధవ పీనిగలు తెచ్చిన ఒక్కసూటు బురదాంకితం ఐపోయింది

ఊః వేళాకోళం యేక నవ్వేస్తున్నాడు నాకేసి సుగ్గిగాడు వాడి సూటు చెక్కు చెదరకుండా వుంది

ఒహ చొక్కా, పంచి కట్టుకుని బయల్దేరాం బండీమీద మే మొస్తామలాని ఎదురు చూస్తున్నారు సంబరాలవారు శేషయ్యగారు కనపడ్డంలేదు "మా బావగారు బంద రెళ్ళారు, కోర్టు వాయిదా వుందని తప్పని సరైంది క్షమించాలి" అన్నాడు యేడుపుమొహం పెట్టి, సంబరాల వారి బామ్మరిది నాలుక మింగేసుకొ్కచున్నట్టున్నాడు మా వెధవ ఓ జవాబేడవడేం! నేను అతిగా మాట్లాడకూడదాయె మరి "ఫరవాలేదులెండి మాకేమైనా లోటు జరిగితేగా అనుకోడానికి" అన్నా పరామర్శ చేస్తూ యేడ్చిపోతాడని

మా క్షామమూర్తి మాంచి జోరులో కానిచ్చేస్తున్నాడు బాదంహల్వా అందరూ వాడికేసి చూడ్డం మొదలెట్టారు యోగతాళీగా వుంది మావాడంటే నేను నోరుజారి ఓ పాట పాడమన్నా పిల్లకు సిగ్గేస్తున్నట్టుంది ఊరుకోకూడదూ? ఊః వేధించేస్తున్నారు పాడేదాకాను అయ్యబాబోయ్! హార్మోనియం కూడా తెచ్చి ముందు పడేశారు! చచ్చాంపో మొదలెట్టేస్తోంది

"కలనిజ మాయగా - కోరిక తీరెగా" అని లంకించుకుంది 'సంసారం'లో పాటని నా హృదయంలో వల్లులు పాకేస్తున్నాయి గుండికాయి చేతుల్లోకొచ్చి పడింది బుర్రలో భూగోళం దూరి గిర్రున తిరిగేస్తోంది రైళ్లు డీరైలై పోతున్నాయి సూయజు కెనాల్లో ఓడలు ఢీకొట్టేసుకుంటున్నాయి సరిహద్దుల్లో సైన్యాలు సేనలు తిష్టేసుకూర్చున్నాయి లియాఖత్ దీపాలకు టోపీ తెట్టేస్తున్నాడు వరదలొచ్చి పంటల్ని ముంచేస్తున్నాయి మున్షీగారు దూడల్ని పరీక్షిస్తున్నారు ఎటు చూచినా ఆకలి, అసంతృప్తి కాంగ్రెసు పునాదులు తెచ్చిపోతున్నాయి కళాగారిమీద కోడిగుడ్లు రాలేస్తున్నాయి ఎలక్షను దగ్గరకొచ్చేస్తున్నాయి మంత్రులు టూర్లు కొట్టేస్తున్నారు జీడి వడ్లూ అమ్ముడుపోతున్నై పర్మిట్లు - అంతా అరాచకం అన్యాయం కర్తీ దేశం పరాపర్ శపాకప్ మద్రాసు ఐపోతోంది స్పృహ తప్పిపోతోంది మైకం కమ్మింది

మళ్లా రోడ్డు చ్చుకునేదాక తెలివి రాలేదు

"ఒరేడిపో ఎలా వుందిరా అమ్మాయి?"

"పిల్లకేరా పాలకోవాలావుంది, పూతరేకులా చీరి అదీను"

సాయంత్రం మోడరన్ కెఫేలో కాఫీ ఎన్జాయ్ చేస్తున్నాం యింకా ముగ్గురు కాకినాటాళ్ళు కూడ కలిశారు ప్రొద్దుట జరిగిందంతా చెప్పమని ఒహాటే నవ్వడం సుగ్గిలంగాడికి మళ్లీ హనుమంతుడు ఆవహించాడు ఇంతలో ఓ కుర్రాడు పార్సిలు కట్టిస్తోంటే అలా గల్లి వాణ్ణి పిల్చా

"ఒకే అబ్బీ! యిలా కబురు" "ఏమందిరా మీ అక్కాయ్" అని ఓ అణా కాసు వాడి చేతులో పెట్టా

"ఆ కోతిమొహం నాకొద్దందండీ" అని యికిలించాడు కొంటెఘట "యేడిసిందిలే మీ అక్క పూరణపెంకి, సిబ్బి, పప్పుగిన్నె, కొమ్ముచెంబు, నూనిడబ్బా, చుచ్చుపినిగ అద్దంలో చూచుకోమను" అన్నా వొళ్లుమండి

కొంపతీసి సుగ్గిలంగాడనుకో లేదుకదా. తోశింగాడు పెళ్ళికొడుకులా తయారయ్యాడు

"ఒరే డిపో! ఆ సుంట దెవర్రా?" అన్నాడు మా టప్పాలు నా పేరు విని పక్కన కూచున్నాళ్లు నవ్వుకుంటున్నారు మా కొవా బుక్ డిపో వుందిలెండి కాకినాడ్లో

"ఆ పిల్లతమ్ముడు కోతిమొహం నాకొద్దనేసిందట" అన్నా సుగ్గిలంగాడి కేసి చూస్తూ చెయ్యి నాకేసి చూపిస్తూ మళ్లీ నవ్వడం మొదలెట్టాడు నేను వాడిలా నవ్వడం లంకించుకున్నా రోగం అందరికీ పాకేసింది యేకగోల హోటలంతా వెధవ గొడవ

కాకినాడ్లో కొంపకి పోతూంటే మళ్ళీ యెదురు మా శకునాలపక్షి "ఏం అబ్బీ! పిల్ల నచ్చిందా?"

"లేదే, అమ్మో" అన్నా దానికే కావాలి

ఆ రోజునే వొచ్చింది ఒహ వుత్తరం శేషయ్యగారిదగ్గిర్నుంచి, ముహూర్తం నిశ్చయించుకుందామని వెధవ గొడవ

★

వధువు కావలెను

ఆంధ్ర బ్రాహ్మణుడు, 23 సం॥లు, విలువైన స్థిరచరాస్తి, B Sc (Ag) వ్యవసాయ శాఖోద్యోగికి—15-20 యీడులో రూపవతి విద్యావతి ఆంధ్ర బ్రాహ్మణ వధువు కావలెను గోత్రం, జాతకం లేక జన్మదినకాలం, ఫోటో పంపవలెను బాక్సు నెం 5/1540 C/o "ఆంధ్ర పత్రిక" మద్రాసు